శ్యామసుందరా ప్రేమమందిరా నీ నామమె వీనుల విందురా నీ నామమె వీనుల విందురా శ్యామసుందరా

అణువణువు నీ ఆలయమేరా నీవే లేని చోటు లేదురా ॥2॥

నేనని నీవని లేనే లేదు నీకు నాకు బేధమే లేదు శ్యామసుందరా ప్రేమమందిరా

సుఖ దు:ఖాలకు నిలయం దేహం ఈ దేహం పై ఎందుకు మోహం

అహము విడిచితే ఆనందమురా అన్నిట మిన్న అనురాగామురా

భక్త తుకారం బోధలు వింటే తొలగిపోవు సోకమురా శ్యామసుందరా ప్రేమమందిరా

సాదన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా ॥2॥

అలవాటైతే విషమే అయినా హాయిగ తాగుట సాద్యమురా హాయిగ తాగుట సాద్యమురా

సాదన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా

కాల సర్పమును మెడలో దాచి పూలమాలగా తలచవచ్చురా పూలమాలగా తలచవచ్చురా

ఏకాగ్రతతో ధ్యానము చేసి లోకేస్వరునే చేరవచ్చురా లోకేస్వరునే చేరవచ్చురా

దాస తుకారం తత్వబోధతో తరించి ముక్తిని పొందుమురా తరించి ముక్తిని పొందుమురా

సాదన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా

అణిగి మణిగి ఉండేవారే అందరిలోకి కదులు ॥2॥

బద్దమానులను కూచు తుఫాను గడ్డి పరకను కదల్చ గలదా కదల్చ గలదా

చిన్న చీమలకు చక్కర దొరకును గొప్ప మనిషికి ఉప్పే కరువు ఉప్పే కరువు

అణుకువ కోరే తుకారాముని మనసే దేవుని మందిరము మనసే దేవుని మందిరము

అణిగి మణిగి ఉండేవారే అందరిలోకి కదులు ॥2॥

పడవెల్లి పోతోందిరా.. పడవెల్లి పోతోందిరా.. ఓ నరుడా దరిచేరే దారేదిరా నీ జీవితము కెరటాల పాలాయరా

పడవెల్లి పోతోందిరా..

తల్లితండ్రి అతడే నీ ఇల్లు వాకిలి అతడే ॥2॥ ఆ పాండురంగడున్నాడురా..



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org

నీ మనసు గోడు వింటాడురా నీ భారమతడే మోసేను రా ఓ యాత్రికుడా నిన్నతడే కాచేనురా

పడవెల్లి పోతోందిరా..

బుడగ వంటి బ్రతుకు ఒక చిటికలోన చితుకు ॥2॥

విధి శాశ్వతమని తలచేవురా.. నీవెందుకని మురిసేవురా

నువు దరిచేరే దారి వెతకరా ఓ మానవుడా హరినామం మరవవద్దురా

పడవెల్లి పోతోందిరా..



www.telugulyrics.org